నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గురువారం
16 జనవరి
2025
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

# కోడి పందాల్లో... రూ.కోట్ల వర్షం!

గత రెండు రోజుల నుంచి జిల్లాలో రాజకీయ నేతల కనుసన్నల్లో ఉమ్మడి గుంటూరు జిల్లాలో జోరుగా కోడిపందాలు సాగుతున్నాయి. పురుగు జిల్లాలో, ఇతర రాష్ట్రాల నుంచి కూడా వచ్చి ఇక్కడ పందాల్లో పాల్గొన్న యువత కూడా ఉన్నారు.పందెం రాయుళ్లు టెంట్లు వేసి, సకల వసతులు కల్పించి, అసాంఘిక కార్యకలాపాలకు యదేచ్ఛగా తెరలేపిన పోలీసులు అటువైపు రావటం లేదనే విమర్శలు వస్తున్నాయి. బాపట్ల జిల్లా , గుంటూరు జిల్లా సరిహద్దుల్లో గత రెండు రోజుల నుంచి కోట్లలో కోడిపందాలు సాగుతున్నాయి. చుండూరు, చేబ్రోలు మండలాల సరిహద్దుల్లో కోట్లాది రూపాయల పందాలు జరుగుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా ఈ సంక్రాంతికి కోడిపందాల పోటీలు గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరించాయి. కోట్లలో పందాలు సాగుతున్న విషయం పోలీసులకు తెలిసినా ఆ దరిదాపులకు రావటం లేదు. మరి కఠిన చర్యలు, ఉక్కు పాదం, జైలు శిక్షలు అంటూ పోలీసులు చేస్తున్న హడావుడి ప్రకటనలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయి. చాలాచోట్ల అధికార పార్టీ నేతలు కోడిపందాలు నిర్వహిస్తూ పెట్రేగి పోతున్నట్లు సమాచారం ఉంది...

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

బాపట్ల, గుంటూరు జిల్లా, పల్నాడు జిల్లాల సరిహద్దుల్లో ఈ ఏడాది కోడి పందాలు జోరుగా సాగుతున్నాయి. అత్యున్నత న్యాయస్థానం కోడిపందాలను నిషేధించినా అధికార పార్టీ నేతలు, కనుసన్నల్లో ఈ పందాలు కోట్ల రూపాయలలో జరుగుతున్నాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలో అనేక గ్రామాల్లో కోళ్లు కత్తులు కట్టి కథల రంగంలో పోరాడుతుంటే వ్యసన పరులు లక్షల రూపాయలను కోల్పోతూ అప్పుల పాలవుతున్నారు. ఈసారి సరిహద్దు ప్రాంతాలను మాత్రమే పందాలు నిర్వహికులు ఎంపిక చేసుకున్నట్లు తెలుస్తోంది. ఖాళీ ప్రదేశాలు, పొలాలు.. కోళ్ల యుద్ధానికి రణభేరి మోగింది. కత్తి కట్టుకొని బరిలోకి

మిగతా 3వ పేజీలో

- ఉమ్మడి గుంటూరు జిల్లాలో పెట్రేగిన కోడిపందాల సంస్కృతి
- కోడి పందాల్లో తగ్గేదేలే ..
- గ్రామాలకు విస్తరిస్తున్న కోడిపందాల జూదం
- కోర్టు ఉత్తర్వులున్నా భే ఖాదర్
- అధికార పార్టీ నేతల కను సన్నల్లో పందాలు
- పందాల మాటున అసాంఘిక కార్యకలాపాలు



# పోరు బాటలో సచివాలయ ఉద్యోగులు ..!

- ప్రక్షాళన పేరుతో కాలయాపన..
- కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందా!
- రేషనలైజేషన్ ప్రక్రియలో ఇబ్బందులు
- మాతృ సంస్థల్లో బదిలీలకు సచివాలయ సిబ్బంది ససేమిరా

ఏపీలో వైసీపీ హయాంలో రెండు కీలక వ్యవస్థలను ఎర్పాటు చేసింది. అవి జగన్ మానస పుత్రికలుగా ప్రచారంలోకి వచ్చాయి. ఈ రెండు వ్యవస్థల మీద వైసీపీ ముద్ర బలంగా ఉంది. ఎంతలా అంటే చెరిగివేయలేనంతగా. ఆ రెండే వాలంటీర్ల వ్యవస్థ, సచివాలయ ఉద్యోగుల వ్యవస్థ. ఇద్నులో ఒకటి టెంపరీ బేసిస్ లో నియమితులైన వాలంటీర్ల వ్యవస్థ. వీరు రెండు లక్షల యాభై వేల మందికి పైగా నాడు రిక్రూట్ అయ్యారు. గౌరవ వేతనం అయిదు వేలుగా చెల్లిస్తూ 2019 ఆగస్టు 15 నుంచి వీరిని విధులలోకి తీసుకున్నారు. అయితే వీరికి పది వేల రూపాయలు గౌరవ వేతనం ఇస్తామని కూటమి పెద్దలు ఎన్నికల ముందు హామీ ఇచ్చారు. తీరా అధికారంలోకి వచ్చాక వాలంటీర్ల నోట్లో మట్టి కొట్టారు అన్న విమర్శలు వచ్చాయి. ఆరేడు నెలలుగా వారంతా రోడ్ల మీదకు వచ్చి తమకు విధులలోకి తిరిగి తీసుకోమని కోరారు. అయినా వారి విషయంలో ప్రభుత్వం సానుకూలంగా రియాక్ట్ కాలేదు సరికదా వైసీపీ వారిని రెన్యూల్ చేయలేదని వారు ప్రభుత్వ విధులలో లేరని తోసిపుచ్చింది. అలా వాలంటీర్ల వ్యవస్థ పూర్తిగా పోయినట్లు అయింది. ఇపుడు చూస్తే రేషనలైజేషన్ ప్రక్రియ పేరుతో గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థలో కీలక మార్పులు చేయడానికి ప్రభుత్వం సంకల్పించింది. ఇపుడున్న రూపాలలో వారు ఉండేది లేకుండా సమూలంగా మార్పులు తెస్తారు అని అంటున్నారు. ఈ రేషనలైజేషన్ ప్రక్రియతో ఉద్యోగుల సంఖ్య కుదింపు ఉంటుందని ప్రచారం సాగుతోంది. ప్రతీ రెండు వేల అయిదు వందలమందికి ఒక సచివాలయమని అది

మిగతా 3వ పేజీలో




గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు పోరు బాటలో నడిచేందుకు సిద్ధమవుతున్నారు. వైయస్ జగన్ మానస పుత్రికగా ఉన్న గ్రామ సచివాలయ వ్యవస్థ ను ఇప్పుడు అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని వార్డు సచివాలయ ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రేషనల్జైజేషన్ చేస్తామని, సచివాలయాలను కుదిస్తామని, ఉద్యోగులను మాతృ సంస్థలకు పంపిస్తామని, ఇలా రకరకాల వ్యాఖ్యలు కూటమి ప్రభుత్వం చేయడం వల్ల సచివాలయ ఉద్యోగులు నిరాశ చెందుతున్నారు. సచివాలయ వ్యవస్థ పై ఇప్పటికీ వైసీపీ ముద్ర ఉందని కూటమి ప్రభుత్వంలో ని పలువురు అధికారులు భావిస్తున్నారు. ప్రక్షాళన పేరుతో ఈ వ్యవస్థను నిర్వీర్యం చేస్తే తాము సహించబోమని గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు వ్యాఖ్యానిస్తున్నారు. అధికారంలోకి వస్తే వాలంటరీ వ్యవస్థను కూడా బలోపేతం చేస్తామని, వాలంటీర్లకు రూ.19.వేలు వేతనం ఇస్తామని ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చిన కూటమి నేతలు ఇంతవరకు వాలంటరీ వ్యవస్థ పై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో వాలంటీర్లు కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమని విధుల్లో కొనసాగించాలని, విధి విధానాలు మార్చి తమను మళ్లీ నియమించాలని వాలంటీర్లు కోరుతున్నారు. గ్రామ వార్డు, సచివాలయ వ్యవస్థ పై ప్రభుత్వం ఎలాంటి.నిర్ణయం తీసుకుంటుందో వేచి చూద్దాం..

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో













# అంబరాన్నిఅంటిన జిఎంసి సంక్రాంతి సంబరాలు





- **పోటాపోటీగా విద్యార్థినుల కర్రసాము**
- **హాజరైన టిడిపి నేతలు..**
- **అలరించిన నృత్య ధమకాలు..**

గుంటూరు మేజర్ న్యూస్ : గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ మునిసిపల్ క్రీడా ప్రాంగణంలో సంక్రాంతి సంబరాల్లో సంక్రాంతి పండుగ సందర్భంగా మంగళవారం గంగిరెద్దుల మరియి ఎద్దుల ప్రదర్శనలు, వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన, కర్రసాము, కోలాటం (మహిళలు, పురుషులు), స్టార్ మ్యూజికల్ నైట్, కాంతారా యాక్ట్, జగలర్స్ షో, బటర్ ఫ్లై, రోబో యాక్ట్ ప్రదర్శనలతో ఎన్టీఆర్ స్టేడియం గ్రామీణ వాతావరణ శోభతో అలరారింది. సంబరాల్లో ఏపీ ఇండస్ట్రీయల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్ పాల్గొన్నారు. సంబరాల్లో చివరి రోజైన బుధవారం కనుమ పండుగరోజు గాలిపటాలు ఎగరేయడం, ప్రాసమణి ప్రోగ్రామ్, మ్యాజిక్ షో(ఇల్ యూజన్ షో), క్లాసికల్, ఫోక్ డ్యాన్స్(ఖలీల్), వాసవి ఆర్కెస్ట్రా వారి ప్రదర్శనలతో స్టేడియంకు హాజరైన ప్రజలు ఉత్సాహంతో తిలకించారు. ఈ సందర్భంగా సంబరాలను హాజరైన నరసరావుపేట ఎంపి లావు కృష్ణదేవరాయలు మాట్లాడతూ నగరాల్లో నివసించే ప్రతి ఒక్కరీ మూలాలు గ్రామాలతో ముడిపడి ఉంటాయని, రైతులు సంతోషంగా ఉంటేనే సమాజం సంతోషంగా ఉంటుందన్నారు. ఈ ఏడాది వర్షాలు కురిసి పంటలు బాగా పండాయని, పండిన పంటలకు తగిన గిట్టుబాటు ధర అంది రైతుల ఇంట క్రాంతి ఈ సంక్రాంతి ఇవ్వాలని ఆకాంక్షించారు. సత్తెనపల్లి శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గుంటూరు నగరంలో సాంప్రదాయ సంక్రాంతి సంబరాల ద్వారా నగర వాసులను అలరించడానికి జిఎంసి కమిషనర్ పులి శ్రీనివాసులు కృషి అభినందనీయమన్నారు. గతంలో తాము పశ్చిమ ఎంఎల్ఏగా ఉన్నప్పుడు కూడా సంబరాలు ఘనంగా నిర్వహించామని, ప్రస్తుతం తిరిగి ఆవిధంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనందబాబు మాట్లాడుతూ చాలా ఏళ్ల అనంతరం నగర ప్రజలందరినీ అలరించేలా కూటమి ప్రభుత్వ హయాంలో సంక్రాంతి సంబరాలు జరుగుతున్నాయన్నారు. సంక్రాంతి అంటేనే ప్రతి ఇంట ఆనంద క్రాంతి వెల్లివిరియడమని, ఇటువంటి సంబరాలు ప్రతి ఏడాది జరగాలని కోరారు. నగర కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ జిఎంసి ఆధ్వర్యంలో జరుగుతున్న సంక్రాంతి సంబరాలు కుటుంబ సభ్యులు అందరినీ అలరిస్తాయని, ప్రతి ఒక్కరూ సంబరాల్లో పాల్గొని ఆనందించేలా వివిధ కళారూపాలు, ప్రదర్శనలు ఉన్నాయన్నారు. సంబరాల్లో ప్రతి రోజు వయస్సుతో సంబందం లేకుండా వేల మంది ప్రజలు హాజరై ఆనందించారన్నారు. జిఎంసి టిడిపి ఫ్లోర్ లీడర్ కోవెలమూడి రవీంధ్ర మాట్లాడుతూ తెలుగు సంస్కృతీ, సాంప్రదాయాలను సంక్రాంతి సంబరాల ద్వారా నేటి తరానికి జిఎంసి అందించడం అభినందనీయమన్నారు. సంబరాల నిర్వహణలో నగర కమిషనర్, ఆర్గనైజింగ్ కమిటి, అధికారులు, కార్మికులు విశేష కృషి చేశారన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ డి.శ్రీనివాసరావు, ఎస్.ఈ. నాగమల్లేశ్వరరావు, సిఎంఓహెచ్ డాక్టర్ అమృత, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు ఈ.వరప్రసాద్, కె.కోటేశ్వరరావు, వి.పద్మజ, బాలాజీ, మీరావలి, చిస్టి, నిర్వహణ కమిటి సభ్యులు డి.శ్రీనివాసరావు, విజయలక్ష్మీ, కాశయ్య, నసీర్ అహ్మద్, లోకేశ్వరరావు, ఉషారాణి, వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.







# కోళ్ల పందాల్లో రూ. కోట్ల వర్షం !





(మొదటి పేజీ తరువాయి)
దిగేందుకు.. పందెం పుంజులు కాలు దువ్వుతున్నాయి. పందెం రాయుళ్లు కూడా ఈసారి అస్సలు తగ్గేదేలే అంటున్నారు. మరి.. కోడి పందాలతో ఈ సీజన్‌లో ఎన్ని వందల కోట్ల బిజినెస్ జరగబోతోంది? వారం రోజుల్లోనే.. రాష్ట్రవ్యాప్తంగా వేల కోట్లు చేతులు మారాయని ఆరోపణలు జోరుగా వినబడుస్తున్నాయి. సంక్రాంతి వచ్చిదంటే చాలు.. ఆంధ్రాలో కోడి పందాల హడావుడి మొదలైపోతుంది. ముఖ్యంగా.. కృష్ణా, గుంటూరు, గోదావరి జిల్లాల్లో ఈ హంగామా పీక్స్‌లో ఉంటుంది. బరిలోని పందెం కోళ్లది గెలుపు కోసం పోరాటమైతే.. పందెం రాయుళ్లది పరువు కోసం ఆరాటం. వేలాది మంది కవ్వింపులు, కేరింతల మధ్య భీకర యుద్ధమే జరుగుతుంది. ఇదంతా.. పరువు ప్రతిష్టలకు, పౌరుష రోషాలకు సంబంధించిన రణం. అంత హీట్ ఉంటుంది కాబట్టే.. ఈ పందెం పుంజుల పందాల ముందు.. గుర్రపు పందాలు కూడా బలాదూర్ అంటున్నారు. అయితే.. కోడి పందాలంటే.. బరిలో రెండు పుంజులు పోట్లాడటం కాదు. లక్షలాది రూపాయలు చేతులు మారడం కూడా! ఖాళీ స్థలాలు, పొలాలు తోటల్లో జరిగే ఈ కోళ్ల యుద్ధాన్ని చూసి.. జబ్బలు, తొడలు చరుచుకునే పందెంరాయుళ్లు ఎందరో ఉన్నారు. గల్లా పెట్టెల్లోని.. నోట్ల కట్టలు.. కట్టలు తెంచుకొని బయటకు వచ్చేసాయి.

**కత్తి కట్టిన కోడి..**

అవతలి పుంజును పడగొట్టిన ప్రతిసారీ.. పందెంరాయుళ్ల చేతులు మీసాల్ని మెలేస్తాయి. ప్రతి పందెం రౌండ్‌కి.. నోట్లు వర్షంలా కురుస్తాయి.

సంక్రాంతి కోడి పందాలంటే.. పుంజుల పౌరుషాలే కాదు.. చేతులు మారే కోట్ల కట్టలు కూడా! ఓ పందెం దెబ్బకు ఒకరు గరీబుగా మారిపోతే.. మరో పందెంలో.. గరీబే గద్దెనెక్కుతాడు. బరిలో దిగాక కోడి తేడా కొడితే.. జీవితాలే తారుమారైపోతాయి. దెబ్బకు అదృష్ట రేఖ.. దురదృష్టరేఖగా మారిపోతుంది. ఇవన్నీ తెలిసే.. పందెంరాయుళ్లు తొడగట్టి మరీ పందాల్లో పాల్గొంటారు. తమ పుంజుని బరిలోకి దించుతారు. కొందరైతే.. ఆస్తుల్ని అమ్ముకొని మరీ పందాలు కాస్తారు. మెడలో పులి గోరు చైన్లు, వేళ్ల నిండా ఉంగరాలు, చేతులకు బ్రాస్‌లెట్లతో వచ్చినోళ్లు కూడా.. చివరికి ఒట్టి చేతులతో వెనుదిరుగుతారు. అయినాసరే.. సంక్రాంతి కోడి పందాలకు ఉండే క్రేజే వేరు. ఆంధ్రాలో అదో సంప్రదాయం. అంతకుమించిన సంబరం. అందుకే.. సంక్రాంతి సమయానికి.. అంతా ఊళ్లలో వాలిపోతారు. పందెం బరుల్లో దిగిపోతారు. సంక్రాంతి కోడి పందాల్లో పాల్గొనడం.. అంత చిన్న విషయం ఏమీ కాదు. జేబులో వందో వెయ్యో పెట్టుకొని వెళితే.. అక్కడ పందెం కోడి కాదు కదా.. పందాలు చూస్తూ తినేందుకు చికెన్ పకోడీ కూడా రాదు. పందెంలో పుంజుని దించాలంటే.. ఏకంగా డబ్బు సంచులే తీసుకెళ్లాలి. బరుల్ని ఏర్పాటు చేసే చోటుని బట్టి.. పందెం బీటు మారుతుంటుంది. ఒక్కో కోడి పందెం 5 వేల నుంచి మొదలై.. 5 లక్షలు, 10 లక్షల దాకా ఉంటుంది. కేవలం.. ఆంధ్రా వాళ్లే కాదు.. హైదరాబాద్, చెన్నై నుంచి కూడా పందెం రాయుళ్లు డబ్బు సంచులతో వచ్చి మరీ బరుల్లో తొడగొడతారు. వాళ్లకు తగ్గట్లుగా.. అదృష్టం కలిసొచ్చి.. వాళ్ల పుంజు కూడా బరిలో తొడగొడితే.. మరో 2, 3 డబ్బు సంచులతో ఊరెళ్తారు. లేకపోతే.. తెచ్చింది కూడా పోగొట్టుకొని.. వట్టి చేతులతో వెను తిరుగుతారటంలో ఇలాంటి సందేహం లేదు.

కొన్నాళ్ల క్రితం వరకు.. ఏపీలో కోడి పందాలంటే.. వేలు, లక్షల్లోనే జరిగేవి. కానీ.. ఇప్పుడు లక్షల్లో పందెం కాయడం కామనైపోయింది. కొన్ని చోట్ల.. అరుదైన పుంజులపై కోటి రూపాయల పందెం కూడా నడుస్తోంది. ఈ స్థాయిలో పందాలు నిర్వహిస్తున్నారు కాబట్టే.. వేల కోట్ల రూపాయలు చేతులు మారుతున్నాయ్. ఇదంతా.. జస్ట్ వారం గ్యాప్‌లోనే. సాధారణంగానే.. గోదావరి జిల్లాలతో పాటు కృష్ణా, గుంటూరు జిల్లాల్లో కోడి పందాలపై దాదాపు 3 వేల కోట్లకు పైనే చేతులు మారతాయనే లెక్కలున్నాయ్. ఈసారి.. ఆ బెట్టింగ్‌లు 6 వేల కోట్ల దాకా వెళ్లొచ్చనే అంచనాలున్నాయి.

అయినా.. కొన్ని క్షణాల్లోనే తేలిపోయే కోడి పందాల కోసం.. కోట్లు తగలేయడమేంటి? వేల కోట్ల పందాలు కాయడమేంటనే వాదనలు వినిపిస్తుండొచ్చు. కానీ.. అక్కడ సీన్ మరోలా ఉంటుంది. కోడి పందాల్లో పాల్గొనడం దగ్గర్నుంచి.. పందెంలో పుంజుని గెలిపించుకోవడం దాకా.. ప్రతి సీన్ ప్రతిష్ఠాత్మకమే. అందుకే.. లక్షలు, కోట్లలోకి వెళ్లిపోతాయ్ పందాలు. చివరికి.. విదేశాల్లో సెటిలైనోళ్లు కూడా సంక్రాంతికి సొంతూళ్లకు వచ్చి పందాలు కాస్తుంటారంటే.. పరిస్థితులు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. కేవలం కొన్ని నిమిషాల్లోనే.. లక్షలు ఆవిరైపోతున్నా అస్సలు తగ్గరు. బ్యాంక్ బ్యాలెన్స్ ఖాళీ అయ్యే దాకా.. బరి నుంచి కదలరు. ఇప్పటికే.. ఏపీలో కోళ్ల పందాల కోసం భారీ స్థాయిలో బరులు సిద్ధమైపోయాయి. పందెం కోళ్లు కూడా సంక్రాంతి సమరానికి సై అంటే సై అంటున్నాయి. వేల కోట్ల రూపాయలు.. చేతులు మారేందుకు రెడీగా ఉన్నాయి. ఈసారి ఒక్కో జిల్లాలో కనీసం 600 కోట్లకు పైనే పందాలు జరుగుతాయనే అంచనాలున్నాయి. ఇంతకు ముందుతో పోలిస్తే.. ఈసారి కోడి పందాలు జోరుగా సాగే అవకాశం ఉందంటున్నారు. సంక్రాంతికి వారం ముందు నుంచే.. కోడి పందాల హడావుడి మొదలైపోతుంది. భోగి, సంక్రాంతి, కనుమ రోజుల్లో కోడి పందాల హీట్ పీక్‌కు చేరుతుంది. వందల కోట్ల రూపాయలు చేతులు మారేది కూడా ఈ 3 రోజుల్లోనే. పండగ రోజుల్లో.. ఒక్కో బరి దగ్గర ఏర్పాట్లకే దాదాపుగా 30 లక్షల దాకా ఖర్చవుతుంది. అంటే.. అక్కడ ఏ స్థాయిలో పందాలు నిర్వహిస్తారో లెక్కేసుకోవచ్చు. ఈ ఖర్చుని కూడా పందెం రాయుళ్ల నుంచే వసూలు చేస్తారు నిర్వాహకులు. ఒక్కో పందెం నుంచి పది పర్సెంట్ కమీషన్ తీసుకుంటారు.

అంటే.. 10 లక్షల పందెం కాస్తే.. లక్ష రూపాయలు బరి నిర్వాహకులకు ఇచ్చేయాల్సిందే. కేవలం.. కోడి పందాలు మాత్రమే కాదు.. ఈ బరుల చుట్టూ గుండాట, పేకాట, మట్కా లాంటి జూదాలు కూడా నడుస్తుంటాయి. అక్కడే.. పందెం రాయుళ్లకు కావాల్సిన ఫుడ్, ఆల్కహాల్‌తో పాటు కావాల్సినవన్నీ దొరికేస్తాయి. ఇవన్నీ నిర్వహించుకునేందుకు.. మొత్తంగా 20 లక్షల నుంచి కోటి దాకా వసూలు చేస్తారనే టాక్ ఉంది. ఇక్కడ.. బరి నిర్వాహకుల్ని కాదని.. ఎవరూ ఏమీ చేయలేరు. అందుకే.. వేరే ఆప్షన్ లేకుండా వారు అడిగినంత ఇచ్చేస్తారు.

ఈ పందెంరాయుళ్లలో వీఐపీలు, సెలబ్రిటీలు కూడా ఉంటారు. కోడి పందాలు జోరుగా నడిచే జిల్లాల్లో వాళ్లు మకాం వేస్తారు. వీరి కోసం.. ప్రత్యేకంగా పెద్ద బరులు నిర్వహిస్తారు. అక్కడ ఫుడ్, అకామిడేషన్ అంతా వేరే లెవెల్లో ఉంటుంది. అందులోకి.. ఎవరిని పడితే వాళ్లకు ఎంట్రీ ఉండదు. కేవలం వీఐపీలు, వీవీఐపీలకు మాత్రమే అక్కడకు వెళ్లేందుకు.. కోడి పందాలు వేసేందుకు అవకాశం ఉంటుంది. ఈ కోళ్ల పందాల క్రేజ్.. తెలంగాణకు కూడా పాకింది. ఇక్కడి నుంచి అక్కడికి వెళ్లి.. బరుల్లోకి దిగుతున్నారు. కొందరు.. హైదరాబాద్ చుట్టుపక్కల పందెం కోళ్లని పెంచి.. వాటిని కోనసీమకు తీసుకెళ్లి.. పందాలు వేస్తున్నారు. అక్కడ స్థానికంగా ఉండే వారి పేర్ల మీద.. తమ పుంజుల్ని దించుతున్నారు కొందరు బడా బాబులు. బరిలోకి దిగగానే పందెం రాయుళ్లంతా ఓ ట్రాన్స్‌లోకి వెళ్లిపోతారు. ఆ సమయంలో.. ఆస్తులు పోతున్నా లెక్కలు చేయరు. ఈ పందాలు కూడా వేల నుంచి మొదలై.. లక్షల దాకా వెళ్లిపోతుంది. పందెంలో ఓడితే పోయేది కోడి మాత్రమే కాదు.. పరువు కూడా! అందుకోసమే.. పుంజుని బరిలో దించాక పందెంరాయుళ్లు వెనకా ముందు ఏమీ చూసుకోరు. డబ్బులు తీస్తూనే ఉంటారు. అవసరమైతే ఆస్తి పత్రాలు కూడా పందెంలో పెట్టేస్తారు. అందుకోసమే.. ఇన్ని వేల కోట్లు చేతులు మారతాయి. ఇదంతా.. భారీ మొత్తాల్లో ఉండే వ్యవహారం కావడంతో.. ఆన్ లైన్ పేమెంట్లు కూడా అదే స్థాయిలో జరుగుతాయి. పండగ అయిపోయిన తర్వాత కానీ తెలియదు.. ఎంత వచ్చింది? ఎంత పోయింది? అనేది! సంక్రాంతి అయిపోయిన 3 రోజుల తర్వాత దిగుతుంది కోళ్ల పందాల మత్తు.

ఇప్పుడంటే.. డబ్బులు పెట్టి కోళ్లపై పందాలు కాస్తున్నారు గానీ.. వందల ఏళ్ల క్రితం ఇదంతా కేవలం వినోదానికి మాత్రమే అన్నట్లుగా ఉండేది. అయితే.. చరిత్రలో కోళ్ల పందాలనే యుద్ధాలుగా భావించేవారు. పల్నాడు, బొబ్బిలి, విజయనగర రాజుల మధ్య కూడా కోడి పందాలు ప్రతిష్టాత్మకంగా సాగాయి. అప్పట్లో.. పందెం కోడి ఓడితే.. పరువు పోయినట్లు ఫీలయ్యేవాళ్లు. బరిలో పుంజు మెడ తెగి పడితే.. తమ తల కొట్టేసినట్లు భావించేవాళ్లు. అలా.. ఈ కోడి పందాలు.. ఏపీలో సంప్రదాయంగా మారిపోయాయి. అయితే.. వాళ్ల వినోదం కోసం, మనుషులతో చేసే యుద్ధాలను నివారించేందుకు మొదలుపెట్టిన ట్రెండ్.. ఇప్పుడు జూదంగా మారిపోయింది.

నిజానికి.. ఏపీలో కోడి పందాల వెనుక పెద్ద ఆర్థిక వ్యవస్థే నడుస్తుంది. కోళ్ల పెంపకం నుంచి మొదలుకొని వాటికి ట్రైనింగ్, ఫుడ్, బరుల ఏర్పాటు.. ఇలా ఈ పందాల చుట్టూ జరిగే వ్యాపారం అంతా కలిపి.. వేల కోట్లు దాటుతోంది. కేవలం.. ఆంధ్రా ప్రజలే కాదు.. ఎక్కడెక్కడి నుంచో వచ్చే వాళ్లతో పందెం బరులన్నీ సందడి సందడిగా మారతాయి. హోటల్ రూమ్స్ కూడా కొన్ని నెలల ముందు నుంచే బుక్ అయిపోతాయి. కోడి పందాల బరుల చుట్టూ.. జాతర వాతావరణం ఉంటుంది. ఈ ప్రదేశాల్లో ఫుడ్ బిజినెస్‌కు కూడా ఫుల్ డిమాండ్ ఉంటుంది. ఇలా.. ఆంధ్రాలో ఒక్క సంక్రాంతి సీజన్‌లోనే.. కోళ్ల పందాల రూపంలో వేల కోట్ల రూపాయలు చేతులు మారిపోతాయ

## 19న సాగు నీటి పారుదల ప్రాజెక్టులపై చర్చా గోష్టి : జనచైతన్య వేదిక

**గుంటూరు, మేజర్ న్యూస్ :** జనచైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో సాగునీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణం – ప్రస్తుత పరిస్థితుల పై చర్చా గోష్టిని నిర్వహిస్తున్నట్లు మీడియా సమావేశంలో జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో పెండింగ్‌లో ఉన్న నీటి పారుదల ప్రాజెక్టులు, చెరువులు, కాలువలు, బ్యారేజిలలో పూడిక తీయడం, లిఫ్ట్ ఇరిగేషన్ లను ప్రోత్సహించడం తదితర అంశాలపై జల వనరులు – సాగునీటి ప్రాజెక్టుల అధ్యయన కారులు, ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి అధ్యయన వేదిక కన్వీనర్ టీ. లక్ష్మీనారాయణ ప్రధాన వక్తగా ప్రసంగిస్తారు. ఈ చర్చా గోష్టిలో రైతు సంఘాలు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల నేతలు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. దాదాపు 9వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే పెండింగ్ లో ఉన్న నీటి పారుదల ప్రాజెక్టులు పూర్తి అవుతాయని, కేవలం 1500 కోట్లు ఖర్చు చేస్తే వెనుకబడిన పశ్చిమ ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో 1.20 లక్షల ఎకరాలకు సాగు నీరు,4 లక్షల మందికి త్రాగునీరు అందించే వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తవుతుందన్నారు. నదుల అనుసంధానం, సీప్లేన్ లు, 2047 విజన్ లాంటి మాటలను ఆపి, పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ప్రాధాన్యత నివ్వాలని తద్వారా సంపదను, ఉపాధిని సృష్టించాలని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి కోరారు. సాగు నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం పై జరిగే చర్చా గోష్టికి రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించే అభ్యుదయ కాముకులు హాజరు కావలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము.

## మాజీ విలేకరి ఆత్మహత్య



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** మానసిక ఒత్తిళ్లతో మాజీ రిపోర్టర్ కోలుగొండ శ్రీకర్ (55) ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం పట్టాభిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తురకపాలెం గ్రామానికి చెందిన కోలుగొండ శ్రీకర్ (55) ప్రముఖ పత్రికల్లో రిపోర్టర్ గా ఎక్కువ కాలం పని చేసారు. గుంటులో తను నివాసం ఉంటున్న బృందావన్ గార్డెన్స్ లోని అపార్ట్మెంట్ పై నుండి దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు వెల్లడించారు. స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న పట్టాభిపురం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఆత్మ హత్యకు గల కారణాలను విచారించారు. మృతదేహాన్ని వైద్య పరీక్షల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రెండు నెలల నుండి మానసికంగా శ్రీకర్ ఇబ్బందులకు గురవుతున్నాడని కుటుంబ సభ్యులు తెలిపారని పోలీసులు విలేకరులతో తెలిపారు. సి సి ఫుటేజ్ ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## విజేతలకు బహుమతులు అందజేసిన తోట వీరాంజనేయులు



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగ సందర్భంగా పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలంలోని గుండ్లపాడు గ్రామం నందు కూటమి నాయకులు గుండ్లపాడు పురగిరి క్షత్రియ క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం క్రికెట్ టోర్నమెంట్ నందు గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిని తోట చంద్రయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు తోట వీరాంజనేయులు బహుమతి ప్రధానం చేశారు. అనంతరం ద్వితీయ, తృతీయ బహుమతులను స్థానిక కూటమి నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గుండ్లపాడు గ్రామ కూటమి నాయకులు, గ్రామస్తులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## పోరు బాటలో సచివాలయ ఉద్యోగులు ..!

(మొదటి పేజీ తరువాయి)

కూడా ఆరుగురు మాత్రమే సిబ్బంది అని చెప్పడంతో సచివాలయ ఉద్యోగులు అంతా ఆందోళన చెందుతున్నారు తన జీవితాలు ఏమి అవుతాయో అన్న కలవరం వారితో ఉంది. ఇప్పటికే తాము ఎంతో పెద్ద చదువులు చదివి జగన్ ప్రభుత్వం నాడు సర్కార్ ఉద్యోగాలు అంటే ఆశతో చేరామని వారు అంటున్నారు. అయితే ఎదుగూ బొదుగూ లేకుండా ప్రభుత్వ ఉద్యోగాలు అవునో కాదో తెలియకుండా తమను త్రిశంకు స్వర్గంలో ఉంచారని వారు వాపోతున్నారు. ఈ కారణంగానే సచివాలయ ఉద్యోగులలో అత్యధిక శాతం ఆనాడు వైసీపీని వ్యతిరేకించి కూటమిని గెలిపించారు అన్న ప్రచారం ఉంది. అయితే ఇపుడు కూటమి ప్రభుత్వం రేషనలైజేషన్ ప్రక్రియ పేరుతో ఏమి చేస్తుందో అన్నదే వారికి కంగారుగా ఉంది. తమ ఉద్యోగాల విషయంలో కానీ సచివాలయ వ్యవస్థలో చేపట్టే ఏ రకమైన మార్పుల విషయంలో కానీ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి కీలక చర్యలు తీసుకుంటే బాగుంటుందని అంటున్నారు. అంతే కాకుండా తమలో ఉన్నత చదువుకుని సీనియారిటీ ఉన్న వారిని ప్రభుత్వ ఉద్యోగాలలో నియమించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయం మీద లక్షా ముప్పయి వేల మంది దాకా ఉన్న సచివాలయ ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడుకునేందుకు ఒక ఐక్య కార్యాచరణని సైతం వారు సిద్ధం చేసుకుంటున్నారు. ప్రభుత్వం కనుక ఏకపక్షంగా రేషనలైజేషన్ ప్రక్రియని చేస్తే ఉద్యమించాలని కూడా నిర్ణయించారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

## 19న సాగు నీటి పారుదల ప్రాజెక్టులపై చర్చా గోష్టి

### - జనచైతన్య వేదిక

**గుంటూరు, మేజర్ న్యూస్:**

జనచైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో సాగునీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణం - ప్రస్తుత పరిస్థితుల పై చర్చా గోష్టిని నిర్వహిస్తున్నట్లు మీడియా సమావేశంలో జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో పెండింగ్ లో ఉన్న నీటి పారుదల ప్రాజెక్టులు , చెరువులు, కాలువలు, బ్యారేజిల లో పూడిక తీయడం, లిఫ్ట్ ఇరిగేషన్ లను ప్రోత్సహించడం తదితర అంశాలపై జల వనరులు - సాగునీటి ప్రాజెక్టుల అధ్యయన కారులు, ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి అధ్యయన వేదిక కన్వీనర్ టీ. లక్ష్మీనారాయణ ప్రధాన వక్తగా ప్రసంగిస్తారు. ఈ చర్చా గోష్టిలో రైతు సంఘాలు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల నేతలు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. దాదాపు 9వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే పెండింగ్ లో ఉన్న నీటి పారుదల ప్రాజెక్టులు పూర్తి అవుతాయని, కేవలం 1500 కోట్లు ఖర్చు చేస్తే వెనుకబడిన పశ్చిమ ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో 1.20 లక్షల ఎకరాలకు సాగు నీరు,4 లక్షల మందికి త్రాగునీరు అందించే వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తవుతుంద న్నారు. నదుల అనుసంధానం, సీప్లేన్ లు, 2047 విజన్ లాంటి మాటలను ఆపి, పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ప్రాధాన్యత నివ్వాలని తద్వారా సంపదను, ఉపాధిని సృష్టించాలని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి కోరారు. సాగు నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం పై జరిగే చర్చా గోష్టికి రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించే అభ్యుదయ కాముకులు హజరు కావలసిందిగా కోరుతున్నామన్నారు.

## ఎస్సీ వర్గీకరణ పోరాటంలో మాల మహానాడు నూతన కమిటీ

### - గోళ్ళ అరుణ్ కుమార్ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు



**పిడుగురాళ్ళ మేజర్ న్యూస్ :**

పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణం %బూ% కళ్యాణ మండపంలో జరిగిన మాలమహానాడు ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్య అతిథిగా మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు డా. గోదా జాన్ పాల్ పాల్గొనగా గురజాల మాలమహానాడు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గా పిడుగురాళ్ల మండలం తుమ్మలచెరువు గ్రామానికి చెందిన వనపర్తి అలాగే పిడుగురాళ్ల పట్టణం గాంధీనగర్ కి చెందిన చిట్టి మాల మేరీని మాల మహానాడు పిడుగురాళ్ల మండలం మహిళా అధ్యక్షురాలుగా రాష్ట్ర అధ్యక్షులు జాన్ పాల్ ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాష్ట్రంలో మాల మాదిగలను విడగొడుతూ ఉన్నా రిజర్వేషన్స్ నెత్తివేసే కుట్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న నేపథ్యంలో ఈ నియోజకవర్గంలో మాలలను ఐక్యం చేస్తూ గ్రామ మండల నియోజకవర్గ కమిటీలను వేస్తూ వర్గీకరణ వ్యతిరేక పోరాటంలో మహిళలను విద్యార్థులను భాగస్వాములు చేయాలని రాష్ట్రం లో మెజారిటీగా ఉన్న మాలలను అణిచివేస్తూ, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ను తూట్లు పొడిచే ఆలోచన ప్రభుత్వాలు మానుకోవాలని లేని పక్షంలో ఏ పార్టీనైనా అధికారంలో కూర్చుని పెట్టడం తెలుసు భారత రాజ్యాంగాన్ని తూట్లు పొడిస్తే ఆ పార్టీలను భూస్థాపితం చేయటం మాలలకు తెలుసని వర్గీకరణ అమలు ప్రభుత్వాలు విరమించుకోకపోతే మాలల సత్తా ఈ ప్రభుత్వాలకు చూయిస్తామని హెచ్చరించారు. అలాగే నూతనంగా ఎంపికైన నాయకులను అభినందించారు. ఈ సమావేశంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు డా. గోదా జాన్ పాల్, పల్నాడు జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ గోదా బాల, జై భీమ్ రావ్ భారత్ పార్టీ గురజాల నియోజకవర్గ ఇంచార్జ్ జూలూరి రమేష్, ఎర్ర శ్యామ్, గొట్టిముక్కల రాజు, రెంటపాళ్ళ పిచ్చయ్య, చిట్టిమాల నిరీక్షణ రావు, ముంద్ర వాసురావు, కె. సాగర్, వి. ప్రభుదాస్, కే. రాకేష్, ఎం కోటయ్య, కే సతీష్, ఎం. రాజు, ఎం మస్తానయ్య, జి. మహేష్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## శివాలయములో ముగిసిన సంక్రాంతి సంబరాలు

### పండుగ రోజు శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల గ్రామోత్సవము

### ఆలయ ప్రాంగణములో మహిళకు ముగ్గుల పోటీలు

**పెదకాకాని, మేజర్ న్యూస్:-**

సంక్రాంతి పండుగ రోజున ఉదయం గం.9.00లకు శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల గ్రామోత్సవము ప్రత్యేకముగా పూలతో అలంకరించిన వాహనముపై కొమ్ముదాసులు, చిన్నారులచే కోలాట భజన, మేళతాళములు బాండ్ మేళములతో నడుమ బాణాసంచా కాల్చుతూ అత్యంత వైభోపేతముగా పెదకాకాని పుర వీధులలో గ్రామోత్సవము నిర్వహించి నట్లు ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ తెలిపారు. పెదకాకాని గ్రామ ప్రజలు, భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో గ్రామోత్సవమున వేంచేసియున్న ఉత్సవమూర్తులను దర్శించుకున్నారు. గ్రామోత్సవము వెంట భక్తులకు ప్రసాదము పంపిణీ చేసినారు. సంకాంత్రి సంబరాలలో భాగముగా మధ్యాహ్నం గం.3.00ల నుండి ఆలయ ప్రాంగణములో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించినారు. ముగ్గులు వేయుటకు కావలసిన రంగులు దేవస్థానము వారు సమకూర్చినట్లు తెలిపారు. పోటీల నందు ప్రథమ, ద్వితీయ, తృతీయ శ్రేణి మహిళా విజేతలకు దేవస్థానము తరుపున బహుమతులు, శ్రీ స్వామి వారి చిత్రపటము, శ్రీ స్వామి వారి ప్రసాదము లడ్డు అందజేసి నట్లు తెలిపారు. సంక్రాంతి వేడుకలలో పాల్గొని ప్రాచీన సంప్రదాయములు, ఆచారములు భావి తరములకు తెలియజేయుటకు సదావకాశమని,



మహిళలు ఉత్సాహముగా ముగ్గుల పోటీలలో పాల్గొన్నారని తెలియ జేసినారు.

### ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో తుమ్మలచెరువు గ్రామంలో ముగ్గుల పోటీలు



**పిడుగురాళ్ళ రూరల్, మేజర్ న్యూస్ :**

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తుమ్మలచెరువు గ్రామంలో శివాలయం రోడ్డులో ముగ్గులు పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్, మండల అధ్యక్షుడు కోట సాయికుమార్, కడియం రోహిత్ మాట్లాడుతూ తుమ్మలచెరువులో సంక్రాంతి సంబరాలు నిర్వహించారని అన్నారు. ఈ పోటీలో విద్యార్థులు మరియు తల్లి దండ్రులు చాలా ఉత్సాహంతో పోటీలో పాల్గొన్నారు. సంస్కృతిక కార్యక్రమాలు జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కేఎన్ఆర్ విద్యాసంస్థలు మరియు గ్రామస్తుల సహకారంతో ఉత్సాహంగా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కెఎన్ఆర్ విద్యాసంస్థల డైరెక్టర్ కోనేటి నరసింహారావు, బడేసా మస్తాన్, కడియం వంశీ, కొమ్మ అశోక్, టీ నాగేంద్రబాబు, ఎం కొండ, చట్టు రమణ, ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు యాసిన్, వేణు, నాగూర్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## సంతూర్ సంక్రాంతి ముగ్గుల పోటీలు : సర్పంచ్ సాంబశివరావు



**మాచవరం, మేజర్ న్యూస్**

సంస్కృతి సాంప్రదాయాలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు సంతూర్ సోప్స్ ఆధ్వర్యంలో పిల్లోట్లలోని శ్రీ కాశి విశ్వేశ్వర స్వామి దేవాలయంలో సంతూర్ సోప్స్ డీలర్, మాచవరం ఎంపీటీసీ 1 చిట్టిప్రోలు గురవయ్య అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక సర్పంచ్ ఎల్ శివపార్వతి సాంబశివరావు హాజరై మాట్లాడుతూ సంతూర్ సోప్స్ డీలర్ గురవయ్య సిహెచ్ గురవయ్య ఆర్యవైశ్యుల సహకారంతో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు. సంతూర్ సోప్స్ డీలర్ సిహెచ్ గురవయ్య మాట్లాడుతూ సంక్రాంతి పండుగ పురస్కరించుకొని సంతూర్ ఆధ్వర్యంలో పల్నాడు ప్రాంతంలో సంక్రాంతి ముగ్గురు పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. మాచవరం మండలంలో కొన్ని గ్రామాలను ఎంపిక చేసుకుని ఆ గ్రామాల్లో పోటీలు నిర్వహించి బహుమతులను సంతూర్ సోప్స్ వారు అందజేయడం జరిగింది అని ఆయన అన్నారు. మొదట బహుమతి చౌదరి చంద్రకళ, రెండో బహుమతి గద్దె కళ్యాణి, తృతీయ బహుమతి మల్ల తిరుపతమ్మ, నాలుగో బహుమతి పలిసెట్టి మల్లికా బహుమతులను ముఖ్య అతిథి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్వీఆర్ బ్రదర్స్, కొత్త సత్యనారాయణ, మో దడుగు కృష్ణ, రిటైర్డ్ ఉపాధ్యాయులు సుబ్బయ్య ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మకరజ్యోతి పూజ మహోత్సవం



పెదకాకాని,మేజర్ న్యూస్:- మండల పరిధిలోని వెనిగండ్ల గ్రామంలో వేంచేసియున్న శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి దేవాలయంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం రాత్రి శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి మకర జ్యోతి దర్శన పూజా మహోత్సవం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి వారి అభిషేకం నిర్వహించి ఆభరణాలను అలంకరించారు. స్వామి వారి 18 మెట్లను రంగురంగుల పూలమాలతో అలంకరించి పడిపూజ నిర్వహించారు. అయ్యప్ప స్వాములు, స్థానిక ప్రజలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తుల అధిక సంఖ్యలో హాజరై శ్రీ స్వామి వారికి పూజలు నిర్వహించి మకర జ్యోతిని దర్శించుకుని పరవశించారు. కార్యక్రమంలో వెంకటరెడ్డి గురు స్వామి, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# ఘనంగా మకర జ్యోతి పూజా మహోత్సవం



**మంగళగిరి టౌన్, మేజర్ న్యూస్:**

మంగళగిరి – తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి నవులూరు శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి వారి దేవస్థానంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించు కొని మంగళవారం రాత్రి శ్రీ అయ్యప్పస్వామి వారి మకర జ్యోతి దర్శన పూజా మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా అయ్యప్పస్వామి వారికి అభిషేకం నిర్వహించి ఆభరణాలను అలంకరించారు. స్వామివారి 18 మెట్లను రంగురంగు పూలమాలతో అలంకరించి పడిపూజ నిర్వహించారు. గ్రామ ప్రజలతోపాటు మంగళగిరి పట్టణ పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో హాజరై స్వామివారికి పూజలు నిర్వహించి మకర జ్యోతిని దర్శించుకున్నారు. మధిర శ్రీనివాసరావు గురుస్వామి, రుద్రు బాబురావు గురుస్వామి, పురోహితులు మధు, హనుమాన్ శాస్త్రి పూజలు నిర్వహించారు. అనంతరం సుమారు 4000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా విశ్వవేద మహాగ్రంథం గ్రంథకర్త గ్రామానికి చెందిన తాడికొండ శివాజీ, కళ్యాణి దంపతులను దేవస్థానం కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ గౌరవాధ్యక్షులు కొల్లి లక్ష్మయ్య చౌదరి, అధ్యక్షులు రుద్రు బాబురావు గురుస్వామి, ఉపాధ్యక్షులు ఆదేపు శివ నాగేశ్వరరావు, కార్యదర్శి బత్తుల సాంబశివరావు, సహాయ కార్యదర్శి రంగిశెట్టి శంకరరావు, కోశాధికారి బత్తుల శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు రుద్రు సాంబశివరావు, ఆదినీడి శంకర్, మాగంటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు



**మంగళగిరి,మేజర్ న్యూస్:**

సంక్రాంతి సందర్భంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) మంగళగిరి శాఖ ఆధ్వర్యంలో రంగోలి ఉత్సవ్ పేరుతో మంగళగిరి నగరంలోని కుప్పరావు కాలనీ 11వ లైన్ వద్ద ముగ్గులు పోటీ పోటీలు, లెమన్ అండ్ స్పూన్ స్పూన్, మ్యూజికల్ చైర్ నిర్వహించారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న ఔత్సాహిక మహిళలు వివిధ కళారూపాలలో, సాంప్రదాయం ఉట్టిపడేలా వేసిన ముగ్గులు చూపరులను ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా న్యాయనిర్ణేతలు ముగ్గుల వద్దకు వెళ్లి పరిశీలించి విజేతలను ఎంపిక చేశారు. ముగ్గుల పోటీలలో మొదటి బహుమతిని జి అంజలి, రెండో బహుమతిని జె దేవిక, మూడో బహుమతిని డి పుష్పలత గెలుచుకున్నారు. ఏబీవీపీ ప్రతినిధులు గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా ఆర్ఎస్ఎస్ కార్యవాహ గోలి రామారావు, ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు వేదశ్రీ,, విశ్వహిందూ పరిషత్ రంగనాయకి, మంగళగిరి ఏబీవీపీ శాఖ శాంతి స్వరూప్, పూర్ణిమ లక్ష్మి, మంగళగిరి బిజెపి నియోజకవర్గ కన్వీనర్ పంచుమర్తి ప్రసాద్, పట్టణ అధ్యక్షులు భాను కిషోర్, రూరల్ అధ్యక్షులు మారెళ్ళ సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు అమ్మయ్య చౌదరి, యోగా గురూజీ పడమట రాధాకృష్ణ, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు తుల్లిమిల్లి శ్రీనివాసరావు, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి రవికిరణ్, గుంటూరు జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు మునగాల నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# పోటాపోటీగా ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు

## నాలుగో రోజు విజయం సాధించిన పశ్చిమగోదావరి, గుంటూరు జట్లు






**మంగళగిరి, మేజర్ న్యూస్:**

మంత్రి నారా లోకేష్ జన్మదినోత్స వాన్ని పురస్కరించుకొని మంగళగిరి అంత ర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న ప్రీమియర్ లీగ్ పోటీలు పోటాపోటీగా సాగుతున్నాయి. నాలుగో రోజు బుధ వారం పశ్చిమగోదావరి వర్సెస్ కర్నూలు జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో పశ్చిమ గోదావరి జట్టు గెలుపొందింది. తొలుత టాస్ గెలిచి కర్నూలు జట్టు ఫిల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన పశ్చిమ గోదావరి జట్టు 6 వికెట్ల నష్టంతో 175 పరుగులు చేసింది. అనంతరం 176 పరుగుల విజయలక్ష్యంతో బ్యాటింగ్ చేపట్టిన కర్నూలు జట్టు 153 పరుగులు చేసి ఓటమి చెందింది. గుంటూరు వర్సెస్ శ్రీకాకుళం మధ్య జరిగిన మ్యాచ్‌లో గుంటూరు జట్టు గెలిచింది. గుంటూరు జట్టు నిర్ణిత 15 ఓవర్లలో 3 వికెట్ల నష్టంతో 145 పరుగులు చేసింది. అనంతరం 146 పరుగుల విజయలక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన శ్రీకాకుళం జట్టు 7 వికెట్ల నష్టంతో 130 పరుగులు చేసి ఓటమి చెందింది. పశ్చిమగోదావరి జట్టులో 50 బంతుల్లో 77 పరుగులు చేసిన వేంపాటి జాస్విన్, గుంటూరు జట్టులో 33 బంతుల్లో 48 పరుగులు చేయడంతో పాటు బౌలింగ్ చేసి మూడు ఓవర్లలో 24 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు తీసిన కె మహీప్ కుమార్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచారు. ఇద్దరికి పట్టణ తెలుగు యువత అధ్యక్షులు భోగి వినోద్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కనికళ్ళ చిరంజీవి సహకారంతో ఒక్కొక్కరికీ రూ 10 వేలు చొప్పున నగదు బహుమతి అందజేశారు.

# వృద్ధులకు అన్నదానం



**మంగళగిరి టౌన్, మేజర్ న్యూస్:**

టీడీపీ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు గౌడ్ మాతృమూర్తి స్వర్గీయ వాకా భారతి వర్ధంతిని పురస్కరించుకొని మాధవరావు, విజయలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని పాత మంగళగిరి శ్రీ కృష్ణ చైతన్య వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక టీడీపీ నాయకులు హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాధవరావు గౌడ్ తమ మాతృమూర్తి మరణించి 11 సంవత్సరాల అయినప్పటికీ ఆమె జ్ఞాపకార్థం వృద్ధులకు సేవలందించడం అభినందనీయమన్నారు. మాధవరావును స్ఫూర్తిగా తీసుకొని మరి కొంతమంది దాతలు వృద్ధుల సేవలో భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మున్నంగి శివ శేషగిరిరావు, టీడీపీ నాయకులు గోవాడ దుర్గారావు, అన్నం నాగబాబు, చింతా వెంకటేశ్వరరావు, రుద్రు మురళీకృష్ణ, యేమినేని దుర్గ సతీష్, రామ్మోహన్ బాబు, పంది దుర్గారావు, కుక్కల బ్రదర్స్, తెలుగు మహిళా నాయకురాలు కాగిత శిరీష, పట్టణ గౌడ్ సంఘం మహిళా నాయకురాలు కాటూరి పావని తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘంచే సంక్రాంతి ముగ్గుల పోటీలు

## మండపం అధ్యక్షులు నరసింహారావు



**మాచవరం, మేజర్ న్యూస్**

మాచవరం గ్రామంలో, ఆర్యవైశ్య సంఘం వారిచే, సంక్రాంతి పండగ సందర్భంగా, ఆర్యవైశ్య మహిళలచే, ముగ్గుల పోటీ కార్యక్రమం జరుపబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా లాయర్ నరసింహారావు, కళ్యాణ మండపం అధ్యక్షులు నరసింహారావు , కొత్త రామదాసు కుమారుడు శ్రీనివాసరావు ,న్యాయ నిర్ణేతగా పాల్గొన్నారు. మహిళలకు గిఫ్ట్ అందజేయడం జరిగినది. మొదటి బహుమతి కొత్త ఆదిలక్ష్మికి వాషింగ్ మిషన్ అందజేసిన వారు చిట్టిప్రోలు హనుమంత రావు రెండో బహుమతి ఎం భవాని కి వెట్ గ్రైండర్. అందజేసిన వారు ఆరేటి వెంకటేశ్వర్లు మూడో బహుమతి బి గంగా హర్షిత కి గంగా టేబుల్ మిక్సీ అందజేసిన వారు చిటిప్రోలు ఆంజనేయులు. పోటీలో పాల్గొన్న మహిళలు అందరికీ కూడాను కన్సోలేషన్ బహు మతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో 24 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మొత్తం ముందుండి నడిపించింది అన్నపూర్ణమ్మ ఆర్యవైశ్య కళ్యాణ మండప కమిటీ అధ్యక్షులు నరసింహారావుకు మాచవరం ఆర్యవైశ్యులు అభినందనలు తెలిపారు.

# సంక్రాంతి సందర్భంగా మహిళలకు, లెమన్ స్పూన్, ఉండమ్మా బొట్టు పెడతా..

## ఆటల పోటీలు నిర్వహించిన ఐద్వా, సిఐటియు



**గుంటూరు మేజర్ న్యూస్ :.**

సంక్రాంతి పండుగ సందర్భంగా పాత గుంటూరు ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద ఐద్వా, సిఐటియు ఆధ్వర్యంలో మహిళలకు, యువతులకు లెమన్ స్పూన్, ఉండమ్మా బొట్టు పెడతా బాలబాలికలకు రన్నింగ్, లెమన్ స్పూను ఆటలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి ఎల్. అరుణ మాట్లాడుతూ మహిళలు బాలబాలికలలో ఉన్న సృజ నాత్మకతను వెలిగితేయడం కోసం మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో ముందుండాలని ఆటపాటల్లో కూడా పాల్గొనాలని బాలబాలికలకు చదువుతోపాటు ఆటపాటలు లేక మానసిక రోగుల్లాగా తయారవుతు న్నారు అని ఈ సందర్భంగా అందరినీ ఒక తాటిపైకి తీసుకొచ్చి పండుగ రోజు సంతోషంగా గడపాలని ఈ ఆటపాటలు నిర్వహించడం జరిగింది అన్నారు. అనంతరం బహుమతుల ప్రధాన ఉత్సవం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐ టి యు నాయకులు టి.శ్రీనివాస్, కృష్ణకుమారి, చిన్నమ్మాయి, సామ్రాజ్యం, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా రామయ్య పార్వేట ఉత్సవం



**మంగళగిరి టౌన్, మేజర్ న్యూస్:**

నగరంలోని పాత మంగళగిరి శ్రీ సీతారామ కోవెలలో సంక్రాంతిని పురస్కరించు కొని బుధవారం సాయంత్రం శ్రీ స్వామి వార్ల పార్వేట ఉత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం స్వామివార్లకు ప్రత్యేక అభిషేకం, పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ముఖమండపంపై శ్రీ గోదా రంగ నాధుల కళ్యాణం నిర్వహించారు. అర్చకులు సీతారామానుజాచార్యులు పూజల నిర్వహించారు. సాయంత్రం శ్రీ రాముల వారి పార్వేట ఉత్సవం జరిగింది. ఉత్సవం దేవస్థానం వద్ద నుండి ప్రారంభమై శ్రీ పానకాలస్వామి వారి కొండ చుట్టూ ఉత్సవం సాగి, నాలుగు కాళ్ల మండపం మీదగా తిరిగి దేవస్థానంకు చేరుతుంది. గుంటూరుకు చెందిన సూర్యదేవర సుధీర్, శ్రీమతి సుధశ్రీ దంపతులు కైంకర్యాపరులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కోవెల మాజీ చైర్మన్ వాకా మంగారావు, శివాలయం మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బోగి కోటేశ్వరరావు, మాజీ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు కొల్లి వెంకట బాబురావు, అద్దంకి వెంకటేశ్వర్లు, దేవస్థానం కార్యనిర్వాహణాధికారి జేవీ నారాయణ పర్యవేక్షించారు.

# వైద్యుల నిర్లక్ష్యంతో ఆగిన పసి పాప గుండె

**మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రి ఎమ్మారై స్కానింగ్ యంత్రంలో ఆగిన 14 నెలల పాప గుండె.**

**మంగళగిరి, మేజర్ న్యూస్:**

అప్పటివరకు ఆడుకుంటున్న ఆ చిన్నారి వైద్య పరీక్షలకు తరలించిన కొద్దిసేపటికే మృతి చెందింది. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే పాప మృతి చెందిందని తల్లిదండ్రులు ఆరోపించారు. సేకరించిన వివరాల మేరకు... కాకినాడకు చెందిన కొంతం గంగరాజు,కుమారి దంపతులకు 14 నెలల పాప తన్వి శ్రీ గత నెల రోజుల క్రితం ఆగి ఉన్న ద్విచక్ర వాహనం పైనుంచి కింద పడిపోగా మెడ లోపలి భాగంలో స్వల్ప గాయమైంది. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు పాప తన్విశ్రీని చికిత్స నిమిత్తం గత మూడు రోజుల క్రితం మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రికి తీసుకువచ్చారు. అప్పటి వరకు ఆడుకుంటూనే ఉన్న తన్వి శ్రీ ని బుధవారం ఉదయం ఎయిమ్స్ ఆసుపత్రి లోని ఎమ్మారై స్కానింగ్ కు తీసుకు వెళ్లారు. వైద్యులు పాపకు మత్తు ఇచ్చిన కొద్దిసేపటికే స్కానింగ్ మిషీన్ లోనే చనిపోయింది. అదేమిటని వైద్యులను అడిగితే క్యాన్సర్ అని తెలిపారని తల్లి కుమారి ఆవేదన వ్యక్తం చేసింది. అప్పటివరకు జూనియర్ వైద్యులు వైద్యం అందించగా పాప మృతితో సీనియర్ వైద్యులు వచ్చి పరిశీలించారని తెలిపింది. పాప తన్వి శ్రీ మృతికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమని, అప్పటివరకు ఆడుకుంటున్న తన్వి శ్రీ హఠాత్తుగా మృతి చెందడం తీవ్ర మనోవేదన కలిగించిందని తల్లి కుమారి కన్నీటిపర్యంతమైంది. నిర్ధారణ లేకుండా తన్విశ్రీకి క్యాన్సర్ అని వైద్యులు ఎలా చెబుతున్నారని ఆమె ప్రశ్నించారు. పాప తన్వి శ్రీ మృతికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమని ఆమె ఆరోపించారు. వైద్యుల నిర్లక్ష్యంతో పాప తన్వి శ్రీ మృతి చెందడంతో మంగళగిరి రూరల్ పోలీసులను ఆశ్రయించినట్లు తల్లి దండ్రులు గంగరాజు, కుమారి దంపతులు తెలిపారు.





# వెల్దుర్తి ఎస్సై సమంధర్ వలికి ఘన సన్మానం



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :**

సంక్రాంతి సంబరాలలో భాగంగా పల్నాడు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ డిపార్ట్మెంట్ వారి ప్రతిభను గుర్తించి పల్నాడు జిల్లా ఎస్పీ పలు అవార్డులను అందజేశారు. ఈ నేపథ్యంలో పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండల పరిధిలోని పోలీస్ స్టేషన్ నందు సబ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న షేక్ సమంధర్ వలి కి ఉత్తమ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఇన్వెస్టిగేషన్ విభాగంలో పల్నాడు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. అదేవిధంగా వెల్దుర్తి పోలీస్ స్టేషన్ నందు రైటర్ గా విధులు నిర్వహిస్తున్న కిరణ్ కు ఉత్తమ కానిస్టేబుల్, ఇన్వెస్టిగేషన్ విభాగంలో ఉత్తమ కానిస్టేబుల్ గా రెండు అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై సంబంధర్ వలిని అభినందిస్తూ వెల్దుర్తి మండల మీడియా మిత్రులు దుస్సాలవాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సై సమందర్ వలి వెల్దుర్తి మండలానికి అందించిన సేవలు అభినందనీయమని, అదేవిధంగా వెల్దుర్తి మండల పేరు ప్రతిష్టలు జిల్లాస్థాయిలో నిలిపినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేటి దినపత్రిక సూర్య వెల్దుర్తి మండల రిపోర్టర్ తవిటి శ్రీకాంత్, పల్నాడు ప్రజానాడి ఛానల్ వెల్దుర్తి మండల రిపోర్టర్ కిన్నెర ప్రేమ్ కుమార్ లు పాల్గొన్నారు.

# రచ్చమల్లపాడులో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ

**వెల్దుర్తి, మేజర్ న్యూస్:**

పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలంలోని రచ్చమల్లపాడు గ్రామం నందు మంగళవారం జనసేన జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రచ్చమల్లపాడు గ్రామంలోని పురవీధుల్లో జనసేన నాయకులు, జన సైనికులతో కలిసి పర్యటించారు. అనంతరం వారు ఏర్పాటు చేసిన జనసేన జెండా ఆవిష్కరణ ప్రాంతానికి చేరుకుని జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బూస రామాంజనేయులు, వెల్దుర్తి మండల అధ్యక్షుడు గంధం మల్లయ్య, మాచర్ల పట్టణ నాయకులు కోమర లాల్ కృష్ణ, దాసరి వినోద్ కుమార్, వీర మహిళ కొప్పుల వెంకట రమణ, వెల్దుర్తి మండల ఉపాధ్యక్షుడు కేతావత్ వెంకటేశ్వర నాయక్, గ్రామ జనసేన నాయకులు, జన సైనికులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# కన్నుల పండుగగా మకరజ్యోతి దర్శనం



**గుంటూరు మేజర్ న్యూస్ :**

అయ్యప్పస్వామి సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం శ్రీనివాసరావుతోటలో మకరజ్యోతి దర్శనం కన్నుల పండుగగా, అత్యంత వైభోపేతంగా జరిగింది. సంతోష్ స్వామి భజన బృందం ఆలపించిన సుమధుర పాటల నడుమ పెద్దఎత్తున బాణాసంచా కాల్చుతూ శైలజ అమ్మవారు , జనసేన రాష్ట్ర మహిళా నాయకురాలు పార్వతీనాయుడు , పత్తిపాడు సమన్వయ కర్త కొర్రపాటి నాగేశ్వరరావు , జిల్లా ఉపాధ్యక్షులు అడపా మాణిక్యాలరావు, జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి కూటమి నేతలు మకరజ్యోతిని వెలిగించారు. అనంతరం పార్వతి నాయుడు మాట్లాడుతూ ప్రజల్లో భక్తి భావం పెరుగుతుండటం ఎంతో సంతోషకరమన్నారు. పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్న ఈ మకరజ్యోతి కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం, పోతురాజు, వేణు, వాసు, నాగేంద్రబాబు, రమేష్, బీజేపీ రంగా, ఉల్లి గోపాల్ , రాజు , శ్రీను, మెహబూబ్ బాషా, కిషోర్, మధులాల, భవాని, కామేష్, సాయి కిరణ్, అభినయ్, తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని మృతదేహం లభ్యం



పెదకాకాని,మేజర్ న్యూస్ :- పెదకాకాని పోలీస్ స్టేషన్ పరిధిలో జాతీయ రహదారి ప్రక్కన చెట్టుకు ఉరేసుకొని వృద్ధుడు మృతి చెందిన సంఘటన వివరాలు. మండల పరిధిలోని తక్కెలపాడు జాతీయ రహదారి పక్కన పంపు హౌస్ రోడ్డు సమీపంలో ఉన్న పశువుల పాక ప్రక్కన ఉన్న చెట్టుకు కొమ్మూరి శ్రీనివాసరావు(65) ఉరేసుకొని మృతి చెందినట్లు పెదకాకాని సిఐ టిపి. నారాయణస్వామి తెలిపారు. మృతదేహాన్ని గుంటూరు జిహెచ్ మార్చురీకి తరలించి,కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వివరాలు తెలియాల్సి ఉంది. వివరాలకు సిఐ. 8688831350 ఎస్సై.8688831352 నెంబర్లను సంప్రదించవలసిన తెలిపారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు : ఎస్ఐ సతీష్



**మాచవరం, మేజర్ న్యూస్**

జనసేన పార్టీ సిద్ధాంతాలలోఒకటైన కులాలను కలిపే సిద్ధాంతాన్ని ఆచరిస్తూ,మాచవరం మండల జనసేన పార్టీ అధ్యక్షులు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వేమవరం గ్రామంలో సంక్రాతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు ఏర్పాటు చేసారు. ఈ పోటీలలో మహిళలు పెద్దఎత్తున పాల్గొని ఎంతో ఉత్సహంగా రంగవల్లికలను వేశారు. పోటీలో విజేతలకు బహుమతులు అందించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా మాచవరం సబ్ ఇన్స్పెక్టర్ కె సతీష్ , జనసేన పార్టీ నియోజకవర్గ పివోసి కటికం అంకారావు,నియోజకవర్గ అధికార ప్రతినిధి అడపా వెంకట్, ఆర్ఐటి కో ఆర్డినేటర్ మునగా వెంకట్, జిల్లా కార్యదర్శి అంబటి మల్లి, పిడుగురాళ్ల మండల అధ్యక్షులు కామిశెట్టి రమేష్, మాచవరం మండల అధ్యక్షులు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు , గ్రామ అధ్యక్షులు కామిశెట్టి నరసింహారావు విద్యా కమిటీ చైర్మన్ టి మహేష్, కె.మణికంత, కె.హనుమంతరావు పూసల గోపి ఈ వెంకటేష్ కె.శివ తదితరులు పాల్గొన్నారు.

# “మన దృక్పదమే మన స్థితిని నిర్ణయిస్తుంది”

## -వై .సత్యనారాయణ



**గుంటూరు, మేజర్ న్యూస్:**

ఏ ఒక్కరి అభ్యున్నతికైనా ఆ వ్యక్తి పుట్టి పెరిగిన పరిసరాలు, భౌగోళిక పరిస్థితులు, తల్లిదండ్రుల ప్రభావం తదితర అంశాలపై కొంతవరకు ఆధారపడి ఉంటుందని కమర్షియల్ టాక్సెస్ విశ్రాంత ఉన్నతాధికారి ,సివిల్ సర్వీసెస్ శిక్షణా తరగతులలో సుదీర్ఘ అనుభవ బోధకులు వై సత్యనారాయణ అభిప్రాయపడ్డారు. ఆ పరిస్థితుల్లో బాగుంటే ఇబ్బంది లేదు కానీ ,మరీ గ్రామీణ ప్రాంత పరిస్థితులు అయితే ఎంత ప్రతిభ ,మేధాశక్తి ఉన్న, ఉన్నత విజయాలు సాధించటం కష్టతరమవుతుంది .మహాత్మా జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే పుట్టిన గ్రామాలను వదిలి పూనేలో స్థిరపడడం వలనే సమాజంపై ఎంతో ప్రభావం చూపగలిగారని వెల్లడించారు. జనవరి 12వ తేదీన గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం ,వెనిగండ్ల గ్రామ శివారులో గల కౌండిన్యపురం లోని కౌండిన్యఐఏఎస్అకాడమీ భవనంలో కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ 19వ ఉపకార వేతన ప్రదానోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ మహత్కార్యానికి విచ్చేసిన యువతి యువకులను ఉద్దేశించి

కమర్షియల్ టాక్సెస్ విశ్రాంత ఉన్నతాధికారి ,సివిల్ సర్వీసెస్ శిక్షణా తరగతులలో సుదీర్ఘ అనుభవ బోధకులు వై సత్యనారాయణ వ్యక్తిత్వ వికాస కార్యక్రమం నిర్వహించి విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలను, తీసుకోవాల్సిన జాగ్రత్తలను సవివరంగా వెల్లడించారు.

యువతరానికి మహాత్మా జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే నిత్య స్ఫూర్తి ప్రదాతలు అని అన్నారు. స్త్రీవిద్య ప్రాధాన్యతను గుర్తించిన మహాత్మ జ్యోతిరావు పూలే తన భార్య సావిత్రిబాయి పూలేని చదివించి ,టీచర్ ట్రైనింగ్ ఇప్పించి నందువల్లే ఆమె ఉపాధ్యాయినిగా ఎంతోమంది పిల్లల్లో స్త్రీ, పురుష ,కులమత బేధం లేకుండా విద్యాబీజాలు నాటగలిగారు. అందువలనే ఆమె మనదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయునిగా పేరు పొందారు. ఆమెతోపాటు ముస్లిం మహిళ ఫాతిమా బి కూడా టీచర్ కావటం విశేషం. ఇద్దరూ మంచి మిత్రులు .నేడు పిల్లలు ఎక్కడ పుట్టిన ,మనకు కావాలనుకున్న అవకాశాల కోసం ,అవి ఉన్న చోటు వెతుక్కుంటూ వెళ్లాలి .మనం ఏ ప్రాంతానికి వెళ్త మో ,ఆ ప్రాంతమే మన భవిష్యత్తుని నిర్ణయిస్తుంది .మన లక్ష్యాలను సాధించేందుకు అవకాశాలు అంత తేలికగా దొరకవు. వాటిని మనం అన్వేషించాలి. దొరికిన అవకాశాలను అందిపుచ్చుకోవాలి. ఇప్పుడు మనం పేద కుటుంబంలో పుట్టవచ్చు .దానికి కారణం మనం కాదు .కానీ ఎన్నో అవకాశాలు ఉన్నా ఈ సమాజంలో పేదవారీగా మరణించడం ముమ్మాటికి మన తప్పే అవుతుంది. మనలో దాగి ఉన్న శక్తి సామర్థ్యాలను పొదును పెట్టుకోవడం మన చేతుల్లోనే ఉంది .మనం బతకడానికి డబ్బు అవసరమే కానీ ఆ డబ్బు సంపాదనకు అక్రమ మార్గాలను ఎంచుకోకూడదు. నైతిక మార్గంలో సంపాదించుకున్నప్పుడే ఆ సంపాదన విలువతో పాటు జీవితానికి ఎంతో సంతృప్తి ఉంటుంది. సంపాదన పరులలో కూడా మూడు రకాల వ్యక్తులు ఉంటారు. కొంతమంది డబ్బు సంపాదిస్తారని కానీ, వారు ఏ రోజుకు ఆ రోజు గురించే ఆలోచిస్తారు .వారికి ముందుచూపు ఉండదు. వీరిని “సైడ్ ట్రాకర్స్ “గా పేర్కొనవచ్చును. ఈ వ్యక్తుల ఆలోచన అంత మంచిది కాదు. మరి కొందరు సంపాదనలో చాలా భాగం వివిధ పద్ధతుల్లో పొదుపు చేస్తుంటారు .ఈ పొదుపు ధనమంతా వృద్ధవయస్సు లో అందుబాటులోకి వస్తుంది.కానీ అప్పుడు వారికి అంత ధనం అవసరం ఉండకపోవచ్చు. ఇలాంటి ఆలోచనపర్లు యుక్త వయసులో సంపాదన చేస్తున్న సమయంలో జీవితాన్ని అనుభవించకుండా, ధనాన్ని దాచి పోగేయడం కూడా అంత మంచిది కాదు .అయితే వీరు సైడ్ ట్రాకర్స్ కంటే మెరుగ్గా ఉంటారు. వీరిని “స్లో ట్రాకర్స్” గా పేర్కొనవచ్చును. ఇంకొందరు ఆధునిక శాస్త్ర సాంకేతి జ్ఞానాన్ని ఉపయోగించి బాగా సంపాదిస్తారు .ప్రస్తుత అవసరాలను సంపూర్ణంగా తీర్చుకుంటూ ముందుచూపుతో భవిష్యత్తు అవసరాలను కొంత పొదుపు చేసుకుంటారు .వీరిని “ఫాస్ట్ ట్రాకర్స్ “గా పేర్కొనవచ్చును. ఈ విధానం ఎంతో మెరుగైనది నేటి యువతకు నేడు ఎన్నో నైతిక పర ఆదాయ మార్గాలు ఉన్నాయి. నేడు లభిస్తున్న శాస్త్ర సాంకేతికత తో మనలోని భావాలకు, ఆలోచనకు,కార్యరూపం ఇచ్చి, వాటిని ప్రోడక్ట్ గా మార్చి ఆదాయం సమ కూర్చుకోవాలి. ఉన్నచోట నుండి... ఆర్థికంగా ఉన్నత స్థితికి ఎదగవచ్చును. పూర్వపు రోజులలో ఈ సదుపాయాలు ఏమీ లేవు. ఇప్పుడు మనకు ఎన్నో మంచి అవకాశాలు ఉన్నాయి .మన దేశంలో నేడు దురదృష్టవశాత్తు కుల వ్యవస్థ పైనే ఎక్కువ అవకాశాలు ఆధారపడి ఉన్నాయి. ఈ వ్యవస్థను నేటి యువత ఆత్మస్థైర్యంతో అధిగమించి ఎదగాలి .గతంతో పోల్చితే ప్రస్తుతం ఇప్పుడు ఉన్న అవకాశాలు చాలా మెరుగ్గా ఉన్నాయి .సమయం ఎంతో విలువైనది .దాన్ని వృధా చేయకుండా మన లక్ష్యాలపై దృష్టి కేంద్రీకరించి ఆ లక్ష్యసాధనకే సర్వస్వం అంకితం చేయాలి.ప్రతి ఒక్కరి లక్ష్యసాధనలో ఆరు అంశాలు కీలక పాత్ర పోషిస్తాయి. వాటిలో మొదటి పుట్టిన ప్రదేశం గాక మిగతావి కుటుంబం, పాఠశాల,

కళాశాల విద్య ,మొదటి వృత్తి ,ఉద్యోగం, జీవిత భాగస్వామి, నివసిస్తున్న నగరం. ఈ అంశాలపై మన అభ్యున్నతి చాలావరకు ఆధారపడి ఉంటుంది .ప్రతి ఒక్కరూ ఉన్నత వ్యక్తిత్వం అలవర్చుకోవాలి .ఆలోచనలో పరిపక్వత ఉండాలి. దేనినైనా సాధించగలమని ఆత్మవిశ్వాసం రావాలి. ఇతరుల మాటలు వినడం అలవర్చుకోవాలి .వాటిలోని మంచిని గ్రహించే జ్ఞానం మనకు ఉండాలి. ఏది ఏమైనా మన దృక్పదమే మన స్థితిని నిర్ణయిస్తుంది. నేటి యువతీ యువకులు మన సామాజిక పరిస్థితులను, రోజురోజుకీ మారిపోతున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆకలింపు చేసుకుంటూ లక్ష్య సాధనకు కృషి చేస్తే తప్పక విజేతలు అవుతారు. అంతా నేటి యువతీ యువకుల చేతల్లో చేతుల్లోనే ఉంది.

# ఆరోగ్యసహాయకుల పునర్నియామకం చేపట్టాలి!

## పారామెడికల్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ జీ.వీ.వీ. ప్రసాద్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



‘అందరూ బాగుంటేనే నిజమైన సంక్రాంతి’ అన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు మాటలు, ఆశయం నిజం చేసేలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైద్య ఆరోగ్య శాఖలోని ఆరోగ్యసహాయకుల ఉద్యోగాలు పునర్నియామకం త్వరితగతిన జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆంధ్ర ప్రదేశ్ పారామెడికల్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ జీ.వీ.వీ.ప్రసాద్ అభ్యర్థించారు. ఈ మేరకు ప్రసాద్ బుధవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఆరోగ్య, ఆనంద, అభివృద్ధి ఆంధ్రప్రదేశ్ సాధనకు ‘నేను సైతం’ అని ప్రతీ ఒక్కరూ సంకల్పం తీసుకోవాలన్న ముఖ్యమంత్రి పిలుపుకు వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులుగా తామంత ముందు వరుసలో ఉంటామని ప్రసాద్ ఈ సందర్భంగా ప్రకటించారు. మకరసంక్రాంతిని పురస్కరించుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన సందేశం ఆయన పాలనా దక్షతను చాటడమే కాకుండా రాష్ట్రాభివృద్ధికి ఎంతగానో స్ఫూర్తిదాయకంగానూ, అందరినీ ఆలోచింప చేసే విధంగా వుందన్నారు.

### అందరికీ ఆరోగ్యం.. ఆనందం... అభివృద్ధి కోసం మేము సైతం!

పల్లె పల్లెనా గ్రామీణ ప్రజలందరికీ ఆరోగ్యాన్ని అందజేసే విషయంలో ఆరోగ్యసహాయకులుగా తాము నిత్యం చేసే విధినిర్వాహణను మరింత బాధ్యతగా, ముఖ్యమంత్రి మాటలు నిజం చేసేలా అంకితభావంతో పనిచేస్తామని ప్రసాద్ పేర్కొన్నారు. ఆరోగ్యంతోనే ఆనందం, వాటితోనే అభివృద్ధి సైతం ముడిపడి ఉంటాయాన్న చక్కని సత్యాన్ని సంకల్పంగా తీసుకోవడంలో ఆరోగ్యసహాయకులందరూ సిద్ధంగా వున్నారనే విషయాన్ని ఆయన పునరుద్ఘాటించారు. వైద్య ఆరోగ్యశాఖలో గత 40 రోజుల క్రితం తొలగించిన ఆరోగ్యసహాయకులను హైకోర్టు తీర్పు మేరకు మెరిట్ విధానంలో తిరిగి నియమించి వందలాది మంది ఉద్యోగులు తమ విలువైన సేవలు పునః ప్రారంభించడం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు సదాశయం తప్పక నెరవేరుతుందన్నారు. తద్వారా, ఉద్యోగుల పాలిట ఇది మంచి ప్రభుత్వమని కూటమి ప్రభుత్వానికి ఉద్యోగుల్లో మరింత అభిమానం పెరుగుతుందని ఆ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ జీ.వీ.వీ.ప్రసాద్ అభిప్రాయపడ్డారు.

# రైతుసంఘాల ధర్నా జయప్రదం చేయండి

## ములక శివసాంబిరెడ్డి



**తెనాలి, మేజర్ న్యూస్**

వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను ప్రైవేటీకరణ చేసే విధానాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయని వీటివలన రైతులకు తీవ్ర నష్టం జరగనుందని, ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ చేపట్టే ఆందోళన కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు ములక శివసాంబి రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక చెంచుపేట లోని ప్రజా సంఘాల కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో కేంద్ర ప్రభుత్వం రైతులకు నష్టం కలిగే విధంగా, కార్పోరేట్ సంస్థలకు లాభం జరిగేలాతీసుకు రావాలనుకున్న, నల్ల చట్టాలను, అనేక ఉద్యమాల కారణంగా వెనక్కి తీసుకుని, మరల వాటిని దొడ్డిదారిన అమలు చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో విద్యుత్ వినియోగానికి డిజిటల్ మీటర్లు ఏర్పాటును అడ్డుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ అంశాలపై విజయవాడలోని అలంకార్ టాకీస్ ధర్నా చౌక్ లో,ఈ నెల 17వ తేదీన జరిగే ధర్నా కార్యక్రమాన్ని రైతాంగం, విద్యుత్ వినియోగదారులు అశేషంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం సీనియర్ నాయకులు షేక్ హుస్సేన్ వలి తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి విరాళం1,00,116/- రూపాయలు

**దుగ్గిరాల, మేజర్ న్యూస్**

దుగ్గిరాల మండల పరిధిలోని కంఠంరాజు కొండూరు గ్రామంలో గల శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానం అభివృద్ధి పనుల కు మునగాల సత్యనారాయణ రెడ్డి ఒక లక్ష 116 రూపాయలు విరాళం నుఅందజేసినట్లు తెలిపారు. గుంటూరు వాస్తవ్యులు మునగాల సత్యనారాయణ రెడ్డి బంగారం శ్రీ మహంకాళి అమ్మవారికి విరాళమును అందజేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు. మునగాల సత్యనారాయణ రెడ్డి బంగారం ను ఆలయ మర్యాదలతో ఘనంగాసత్కరించి అమ్మవారి చిత్రపటంను తీర్థప్రసాదములను అందజేశారు .ఈ కార్యక్రమంలో దేవస్థాన ఆలయ కార్య నిర్వహణ అధికారి ,ఫౌండర్ ట్రస్ట్, అర్చక స్వాములు పాల్గొన్నారు..



# అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుపై ముగిసిన వివాదం

**తెనాలి, మేజర్ న్యూస్ :** పట్టణంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు విషయంలో వివాదం ముగిసింది. స్థానిక రజక చెరువు సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన విగ్రహాన్ని కూల్చివేస్తారని గత కొద్ది రోజులుగా జరుగుతున్న ప్రచారం అవాస్తవమని ప్రభుత్వ అధికారులు బుధవారం స్పష్టం చేశారు. తమకు ఎలాంటి ఒత్తిడి లేదని అవాస్తవ ప్రచారానికి తెరవేయాలని మున్సిపల్ కమిషనర్ బి శేషన్న అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ ను కోరారు. మంగళవారం రాత్రి విగ్రహనిర్మాణ కమిటీ ఆధ్వర్యంలొ రజకచెరువు సెంటర్లో, చేపట్టిన ఆందోళన తీవ్రస్థాయికి చేరడంతో మున్సిపల్ కమీషనర్ శేషన్న పోలీస్ అధికారులు ఆప్రాంతానికి చేరుకున్నారు. ఆసమయంలొ తమకు న్యాయం కావాలంటూ ఆందోళనకారులు అధికారులను ఘొరావ్ చేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలోనే బుధవారం విగ్రహ నిర్మాణ కమిటితో మున్సిపల్ కమీషనర్ కార్యాలయంలో వివిధ విభాగాల అధికారులు ఏర్పాటు చేసిన సమావేశం సానుకూలతకు దారితీసింది. ఈసందర్భంగా విగ్రహ నిర్మాణ కమిటీ తమ విధానాన్ని చాటుతూ, అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న మాట్లాడుతూ పట్టణంలోని రజకచెరువు సెంటర్, అంబేద్కర్ సర్కిల్లో, ఏర్పాటు చేసే అంబేద్కర్ విగ్రహం విషయంలో, కమ్యూనికేషన్ లోపం వల్ల కొన్ని పరిస్థితులు ఏర్పడ్డాయి అన్నారు. ఆ సమయంలోనే నోటీస్ ఇవ్వడం జరిగిందన్నారు. దీనికి విగ్రహ నిర్మాణ కమిటీ వివరణ ఇస్తూ లిఖితపూర్వకంగా సమాచారం అందజేశారని తెలిపారు. అయితే ఈ విషయంలో జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. అధికారులుగా తమకున్న నిబంధనలకు లోబడి పనిచేస్తామని అన్నారు. అంబేద్కర్ ఏ ఒక్కరి వాడో కాదని అందరం గౌరవించాల్సిన మహనీయుడని అన్నారు. విగ్రహ నిర్మాణ కమిటీ గౌరవ అధ్యక్షులు న్యాయవాది పిల్లి విద్యాసాగర్ మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు విషయంలో మంత్రి నాదెండ్ల మనోహర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో లేనందున ఆయన రాగానే సమావేశమై అంబేద్కర్ విగ్రహం ఏర్పాట్లకు స్పష్టమైన మంచి సమాచారం అందుతుందని, ఎవరు ఆందోళన చెందవద్దని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడవద్దని, ప్రశాంతత వహించాలని కోరారు. తహసిల్దార్ కె వి గోపాలకృష్ణ మాట్లాడుతూ సమాచార లోపం కారణంగా అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు విషయం ఉద్రేకాలకు తావిచ్చేలా మారిందన్నారు. డీఎస్పీ సలహా మేరకు ఈనెల తొమ్మిదో తేదీ నుండి నెల రోజులు పాటు 144 సెక్షన్ అమలు చేశామని చెప్పారు. అయితే వాస్తవ పరిస్థితి సానుకూలంగా ఉన్నందున 144 సెక్షన్ ఎత్తివేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో మంత్రి మనోహర్ కార్యాలయం ఓ ఎస్ డి యేసు రత్నం, డిఎస్పీ బి. జనార్ధనరావు, న్యాయవాదులు హరిదాసు గౌరీశంకర్, బేతాళం ప్రభాకర్, పోలీస్ అధికారులు, విగ్రహ నిర్మాణ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



## పల్నాడు జిల్లాలో హోరా హోరీగా

# సాగుతున్న కోడి పందాలు

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట మండలం దొండపాడు గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని స్థానిక శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం ఎదురుగా గల ఖాళీ స్థలంలో రాజకీయ నాయకుల ప్రోత్సాహంతో కోడి పందాలు మూడు ముక్కలాట గత రెండు రోజులు నిర్వహిస్తున్న రు మద్యం విచ్చలవిడిగా డిస్ట్ లో పెట్టి అమ్మకాలు జరుగుతున్నాయి. ఆ ప్రదేశం ఒక తిరుణాలను ప్రోత్సహించినట్లు ఉంది నరసరావుపేటకు దగ్గర్లో ఉన్న ముప్పాళ్ళ. చాగంటి వారి పాలెం. చాతులూరు. పునుగుపాడు. గొల్లపాడు. లంకెల కూరపాడు. నార్నెపాడు. పలుదేరాలపాడు. బేతపూడి. ఎర్రగుంట్లపాడు. లక్కరాజు గార్లపాడు. వివిధ ప్రాంతాల నుండి. పల్నాడు జిల్లాలో ఉన్నటువంటి. పేకాట రాయుళ్లు. మరియు కోడిపందాల. రాయుళ్లు. హోరా హోరీగా పాల్గొని. మూడు రోజులపాటు కోడిపందాలు నిర్వహిస్తున్నారు. స్థానిక రాజకీయ నాయకుల ప్రోత్సబలమే దీనికి కారణం దీనికి పోలీసు ఉన్నతాధికారులు కానీ. రెవిన్యూ ఉన్నతాధికారులు కానీ. ఎక్స్ఛేంజ్ ఉన్నతాధికారులు కానీ. పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారు. దీనిని అరికట్టే నాథుడే లేడా. ప్రభుత్వం నిబంధనల ప్రకారం కోడి పందాలు పేకాట నిషేధించబడినది కానీ సంక్రాంతిని పురస్కరించుకొని ఈ చేతగాళ్ల ఆట కట్టించే వారే అది ఎవరూ లేరా?

## జనసేన బ్యానర్ వివాదంపై వివరణ ఇచ్చిన దుర్గి ఎస్సై సుధీర్ కుమార్

**దుర్గి, మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పల్నాడు జిల్లా, మండల కేంద్రమైన దుర్గి గ్రామం నందు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి తిరునాళ్ల సందర్భంగా జనసేన పార్టీ నాయకులు రుద్రాల రవి దుర్గి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న మాచర్ల– కారంపూడి రోడ్డు వద్ద ఫ్లెక్సీ ఏర్పాటు చేయగా.,బుధవారం ఉదయం సుమారు 11.00 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు సదరు ఫ్లెక్సీ ని ధ్వంసం వేసినారని పోలీస్ స్టేషన్ నందు కంప్లైంట్ ఇచ్చారు. ఈమేరకు దుర్గి ఎస్ఐ సుధీర్ కుమార్ విచారణలో భాగంగా అదే గ్రామానికి చెందిన కాసినబోయిన బాల సైదులు, తండ్రి వెంకయ్య మరియు కొంతమంది కలిసి ముందు రోజు అనగా మంగళవారం రాత్రి దుర్గి గ్రామంలో వారు ఏర్పాటుచేసిన పాటల కచేరీ విజయయవంతం కావడంతో ఆ విషయం గురించి మాట్లాడుకుంటూ ఉండగా.. కాసినబోయిన బాల సైదులు పొరపాటున ఫ్లెక్సిపై పడ్డారని, ఈ సందర్భంగా ఫ్లెక్సీ చిరిగిపోయిందని, ఉద్దేశ్యపూర్వకంగా చించలేదని విచారణ భాగంగా ఎస్ఐ సుధీర్ కుమార్ తెలియజేశారు.

## మానవత్వం చాటుకున్న రూరల్ సీఐ: నఫీజ్ భాష

**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్ :** మాచర్ల పట్టణానికి చెందిన మహంకాళి శ్రీనివాసరావు, అతని భార్య విజయలక్ష్మి, వాళ్ల మనవళ్ళు తో కలిసి పండుగ సందర్భంగా తాళ్లపల్లి లోని బంధువులను కలిసి తిరుగు మాచర్ల వస్తుండగా భైరవనిపాడు గ్రామ సమీపాన ఆగి ఉన్న ట్రాక్టర్ను శ్రీనివాసరావు ఢీ కొట్టాగ కిందపడి అందరూ గాయపడినారు. అటుగా వస్తున్న మాచర్ల రూరల్ సీఐ ఎస్.కె నఫీజ్ భాషప్రమాదాన్ని గమనించి మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి తన కారు ఆపి దెబ్బలు తగిలిన శ్రీనివాస రావు కుటుంబాన్ని తన పోలీసు వాహనంలో ఎక్కించుకొని మాచర్ల రింగ్ రోడ్డు లోని రవితేజ హాస్పిటల్ లో జాయిన్ చేశారు. మానవత్వం చాటుకున్న సీఐ నఫీజ్ భాష కు గాయాలైన వారు కృతజ్ఞతలు తెలిపారు. ఇది చూసిన ప్రజలు సిఐ ను అభినందించారు.




18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో 'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరునా కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777



నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

సంక్రాంతి శుభాకాంక్షలు..

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

జి.శ్రీనివాసరావు
గుంటూరు జిల్లా ఇన్‌చార్జి
సెల్ : 9959426987

ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.)
స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా.
సెల్ : 8897455466

జి.హిరన్మాయి(కన్నల్)
నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి
జిల్లా క్రైమ్ రిపోర్టర్

శేషగిరి రాజు
మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి
సెల్ : 8341408201

వై.ఏసుబాబు
గురజాల ఆర్సీ ఇన్‌చార్జి
సెల్ : 9701250872

బి.పూర్ణచంద్రరావు
సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి
సెల్ : 9866246951

చెవుల రంగారావు
మెడికల్ రిపోర్టర్, గుంటూరు
సెల్ : 9490544635

యం.కృష్ణ
మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి
సెల్ : 9393309149

వి.రవికుమార్
తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి
సెల్ : 99083 38200

డి. చైతన్య
వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి
సెల్ : 9381968453

వి.లూథర్
నరసరావుపేట రిపోర్టర్
సెల్ : 7799382078

జి.ఏలియా
ముప్పాళ్ళ రిపోర్టర్
సెల్ : 9392231959

బి.సాంబశివరావు
రాజుపాలెం రిపోర్టర్
సెల్ : 9949382676

రమేష్
దుగ్గిరాల రిపోర్టర్
సెల్ : 9866782780

ఎస్.వెంకటేశ్వర్లు
పెదకాకాని రిపోర్టర్
సెల్ : 9948175840

కె.నాగరాజు
రిపోర్టర్, గుంటూరు
సెల్ : 7799881000

డి.రమేష్
ఈపూరు రిపోర్టర్
సెల్ : 9110734898

పి.లక్ష్మీనారాయణ
నూజెండ్ల రిపోర్టర్
సెల్ : 9666474953

ఎస్.కె. రవూఫ్
శావల్యాపురం రిపోర్టర్
సెల్ : 7989434737

వి.వెంకట్‌రెడ్డి
బొల్లాపల్లి రిపోర్టర్
సెల్ : 8019199991

బి.గురవయ్య
వినుకొండ క్రైం రిపోర్టర్
సెల్ : 9908340426

వి.లక్ష్మీనారాయణ
రెంటచింతల రిపోర్టర్
సెల్ : 8500079075

పి.వెంకటేశ్వర్లు
దుర్గి రిపోర్టర్
సెల్ : 8185815858

టి.శ్రీకాంత్
వెల్దుర్తి రిపోర్టర్
సెల్ : 9912818723

పి.మణికంఠ
మాచర్లటౌన్ రిపోర్టర్
సెల్ : 7013169885

ఎస్.డి.మహబూబ్
మాచర్ల క్రైం రిపోర్టర్
సెల్ : 9989124898

ఎం.కోటేశ్వరరావు
మాచవరం రిపోర్టర్
సెల్ : 6303775169

డి.మల్లికార్జునరావు
యడ్లపాడు రిపోర్టర్
సెల్ : 8309237441

రమేష్
క్రోసూరు రిపోర్టర్
సెల్ : 9493148828

రాజ్‌కుమార్
పిడుగురాళ్ళటౌన్ రిపోర్టర్
సెల్ : 9160218268

షేక్ నాగూర్
నకరికల్లు రిపోర్టర్
సెల్ : 98489 26300

పి.ఆనంద్
వినుకొండ రూరల్ రిపోర్టర్
సెల్ : 8125125239

నాగరాజు
మంగళగిరి టౌన్ రిపోర్టర్
సెల్ : 9032258913

రమేష్
నరసరావుపేట రూరల్ రిపోర్టర్
సెల్ : 7075942600

అక్కిరెడ్డి
నరసరావుపేట మెడికల్ రిపోర్టర్
సెల్ : 9849134987